నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 13, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష

-అసమానత్వం ఉన్నంతకాలం పోరాటం తప్పదు
- చట్టసభల్లో ప్రజల గొంతుకనవుతా : కూనంనేని
-ఖమ్మంలో భారీ విజయోత్సవ ర్యాలీ
ఎం.బి. గార్డెన్లో విజయోత్సవ సభ



2 లో..

ఖమ్మం,(సూర్య బ్యూరో) తెలంగాణా రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉద్యమ పార్టీ తరఫున తాను గెలవాలని కోరుకున్నారని వారి ఆకాంక్షే కొత్తగూడెంలో నాగెలుపు అని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. చట్టసభలలో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తానన్నారు. మంగళవారం కూనంనేని సాంబశివరావు గెలుపును పురస్కరించుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎం.బి. గార్డెన్స్లో అభినందన సభ జరిగింది. శ్రీశ్రీ విగ్రహం నుంచి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ రోటరీనగర్, ఇల్లెందు క్రాస్ రోడ్, జెడ్పీసెంటర్, మయూరి సెంటర్ కాలువ ఒడ్డు, ఎఫ్.సి.ఐ బైపాస్ మీదుగా ఎం.బి. గార్డెన్స్కు చేరుకుంది. ర్యాలీ మార్గంలో శ్రీశ్రీ, జ్యోతిరావుపూలే, అంబేద్కర్, నల్లమలగిరిప్రసాద్ విగ్రహాలకు కూనంనేని, సి.పి.ఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మహాలక్ష్మి పథకం వరం లాంటిది

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





ఖమ్మం, (సూర్య బ్యూరో) రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం టిటిడిసి లో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలను కేంద్ర బిందువుగా చేసుకొని మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మిగతా 2 లో....

## ప్రాజెక్టుల నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ ప్రక్రియ ను త్వరిత గతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



2 లో..

ఖమ్మం, (సూర్య బ్యూరో) జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఇరిగేషన్, మూడవ రైల్వేల్కెన్ భూసేకరణ, పనుల పురోగతిపై కలెక్టర్, అధికారులతో సమీక్షంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు.

## మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాల పై స్వయం సహాయక సభ్యులకు అవగాహన

- సదస్సుకు హాజరైన సభ్యుల అభిప్రాయాలు




ఖమ్మం (సూర్య బ్యూరో ) మహాలక్ష్మి పథకం,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పై జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధ్భంగా సభ్యులు తమ అభప్రాయాలను వెల్లడించారు.సింగరేణి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఐ. సుహాసిని మహాలక్ష్మి వుచిత ప్రయాణ పథకం వలన సంఘాల సమావేశాలకు వెళ్లి రావడానికి అయ్యే ఖర్చులు తగ్గుతాయని తద్వారా సంచ సమావేశాలకు హాజరై విషయాలు తెలుసుకొనుటకు మరింత బాగుంటుందని, రోజు వారీ కూలికి వెళ్ళే వారికి బస్సు చార్జీ లు ఆదా అవుతున్నాయని, ఆర్థికంగా ఎదుగుదలకు సహకరిస్తుందని,మిగతా 2 లో....

# మహాలక్ష్మి పథకం మహిళలను వరం లాంటిది

మహిళలు వంటింటికి పరిమితం కాకుండా, సమాజంలో, ఆర్థిక వ్యవస్థ లో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన అన్నారు. వయస్సు, ఆర్థిక తేడాలు లేకుండా మహిళలందరూ ఉచితంగా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలి, విద్యావంతులు కావాలనే ప్రభుత్వ సంకల్పమని ఆయన తెలిపారు. చదువు, నైపుణ్యం, తెలివితేటలు ఉండి, ఉన్న ఊరులో సరైన ఉపాధి దొరకక, దూర ప్రాంతాలకు వెళ్లి రవాణా ఖర్చులకు భయపడి ఉపాధికి దూరం అవుతున్నారని, ఉన్నత చదువులకు రవాణా భారం భరించలేక దూరం అవుతున్నారని, ఈ పథకంతో ఈ ఇబ్బందులు పూర్తిగా తీరనున్నాయని ఆయన తెలిపారు. మహిళల లేబర్ ఫోర్స్ రోజు రోజుకు తగ్గుతుందని, పది సంవత్సరాల క్రితం 40 శాతం



ఉంటే, ఇప్పుడు 21 శాతానికి చేరుకుందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళల లేబర్ ఫోర్స్ పెరుగుతుందని, దీనితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. చేయూత క్రింద ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల రూపాయల నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 10 లక్షల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని టి హబ్ లో 115 రకాల పరీక్షలు చేపడుతున్నట్లు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానల్లో నమూనాలు సేకరించి, జిల్లా కేంద్రంలోని టి హబ్ కు పంపుతారని, పరీక్ష ల రిపోర్టులు ఫోన్లకు వస్తాయని ఆయన అన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విద్యాచందన, ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, డీఆర్డీఏ ఏపీఎం, డిపిఎం, ఏసీ లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష

సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పదేళ్ళ టి.ఆర్.ఎస్.పాలన చూసిన తరువాత ఎలాగైనా ఈదుర్మార్గపు పాలనను అంతం చేయాలని ప్రజలు భావించారన్నారు. కమ్యూనిస్టుపార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్ష విజయం లభించిందన్నారు. బొగ్గుగని ప్రాంతాలలో కమ్యూనిస్టుల పోరాట ప్రాంతాలలో ఘనమైన అధిక్యత లభించిందన్నారు. కాంగ్రెస్, సిపిఐ పొందికతతోసానుకూల ఫలితాలొచ్చాయన్నారు. ఒక స్థానం తీసుకొని పొత్తుకుదుర్చుకునే విషయంలో కొంత తటపటాయించాము కానీ కమ్యూనిస్టుపార్టీ ఉద్యమ అభిమానులు శ్రేయోభిలాషులు చట్టసభల్లో కమ్యూనిస్టు గొంతుక కావాలంటే తప్పదని సూచించారని వారి ఆకాంక్షలకనుగునంగానే ఫలితం వచ్చిందని కూనంనేని తెలిపారు. సి.పి. ఎం సైతం మెజార్టీస్థానాల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిందని, సి.పి.ఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి కాంగ్రెస్ ను బలపరిచే విషయాన్ని బహిరంగానే వెల్లడించారన్నారు. ఓట్లు తగ్గినా భావజాలం పదిలమేనని కమ్యూనిస్టుల శక్తిని మారిన ఎన్నికల రాజకీయాలలో ఓట్లతో పోల్చవద్దని కూనంనేనిసూచించారు. కమ్యూనిస్టులెప్పుడు రాజకీయ వృత్తిని పవిత్రంగానే చూస్తారని పదవులకోసం, ఆర్థిక వ్యవహారాలకోసం రాజకీయాలు చేయరని, ప్రజల పక్షానే రాజకీయాలు చేస్తారన్నారు. రాజకీయాలంటే ఏహ్య భావం కలుగుతుందన్నారు. అందుకే కమ్యూనిస్టుపార్టీ దామాషా ప్రతిపదికన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతోపాటు ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్, టీడీపీ,సి.పి.ఎం, ప్రజాపంథా, టి.జె.ఎస్ పార్టీల కార్యకర్తలు గెలుపు కోసం కృషిచేశారన్నారు. ఈగెలుపు చీకట్లో వెలుగురేఖల వామపక్ష ఉద్యమానికి కనిపించిందని అందుకే సంబురాలు జరుపుకుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్టు పార్టీశాసనసభ్యునిగా ఎప్పుడు తప్పు చేయనని కూనంనేని స్పష్టంచేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బాధ్యతయుతమైన విపక్షంగా పనిచేస్తామని, ప్రజల పక్షాన నిలబడతానని కూనంనేని తెలిపారు.కూనంనేని ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, వివిధసంఘాలు, సంస్థలు, పలువురు ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈసభలో కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, పి.సి.సి. సభ్యులు రాయల నాగేశ్వరరావు, సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, సి.పి.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**-భారీ ర్యాలీ**

సాంబశివరావు విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో చేరుకున్న సిపిఐ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. శ్రీశ్రీ సర్కిల్ నుంచి కాలువ ఒడ్డువరకు వైరా రోడ్ మొత్తం అరుణావరణాన్ని పులుముకుంది. ఎటుచూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపించాయి. కార్యకర్తల నినాదాలతో పురవీధులు ప్రతిధ్వనించాయి. శాసనసభ్యునిగా ఎన్నికై తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చిన కూనంనేని పలువురు అభినందించారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, చాంబర్ ఆఫ్ కామర్స్, గ్రానైట్ అసోసియేషన్, కాంగ్రెస్, సి.పి.ఎం, టీడీపీ, వివిధపార్టీల నేతలు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పూలమాలు, శాలువాలతో సన్మానించారు. పట్టణ ప్రముఖులు డాక్టర్ పి. గోర్కీ, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్నికృష్ణారావు, వేజర్లసురేస్, నవీన్, పోట్ల మాధవరావు, గరికపాటి వెంకట్రావు, ఉప్పల వెంకటరమణ, డాక్టర్ యలమంచలి రవీంద్రనాద్, డాక్టర్ బాగం కిషన్రావు, డాక్టర్ జి. వెంకటేశ్వరరావు, డాక్టర్ సి. బారవి ఎస్.టి.యు నాయకులు సామినేని సురేష్ తదితరులున్నారు.

# మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాల పై స్వయం సహాయక సభ్యులకు అవగాహన

ప్రత్యేకంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడం ద్వారా మా మహిళలకు ప్రత్యేక ప్రయోజనం చేకూరుతుందనిఖమ్మం జిల్లా లోని అందరు స్వయం సహాక సంఘాల తరపున తెలంగాణా ప్రజా ప్రభుత్వము వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. ప్రతి మహిళకు మహలక్ష్మి పథకం గురించి సమావేశాల ద్వారా తగిన అవగాహన కల్పిస్తామని తెలిపారు.చింతకాని మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎ.సుజాత తన ఇద్దరు కుమార్తెలలో ఒకరు హైదరాబాద్ అపోలో కాలేజీలో ఎం.బి.బి.ఎస్ చదువుతుందని హైదరాబాద్ వెళ్ళుటకు ట్రైన్ కొరకు వెళ్లగా మిస్ అవడంతో వెంటనే బస్సు ఎక్కి వెళ్లి సమయానికి చేరుకుందని ఉ చితంగా ప్రయాణించి చేరుకొని ఫోన్ ద్వారా సంతోషం వ్యక్తం చేసిందని, పిల్లలను తరచుగా వెళ్లి కలవవలసి వుంటుందని ఇట్టి ఉచిత ప్రయాణ పదకం వలన నేను లబ్ది పొందుతున్నాని ఈ పథకం మహిళలకు పేదలకు చాల బాగుందని, పనికి వెళ్ళే వారికి బస్సు చార్టీ లు ఆదా అవుతున్నాయని, ఆర్థికంగా ఎదుగుదలకు



సహకరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వమూ వారికి ధన్యవాదములు తెలిపారు.ముదిగొండ మండలం వల్లభి గ్రామం మా గ్రామం నుండి ఖమ్మం నాకు చాలా దూరం ఉండటం వలన ప్రయాణ ఖర్చులు ఎక్కువగా అయ్యేవి కానీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మహలక్ష్మి పథకం ద్వారా ఎక్కడికి వెళ్ళాలన్న మేము ప్రయాణ ఖర్చులు రోజుకి రెండు వందల వరకు లబ్ది పొందుతున్నాము, మా పిల్లలు స్కూల్ కు కాలేజ్ కు వెళ్ళటానికి చాలా వుపయోగకరంగా వుంది ఇటువంటి పథకం ప్రవేశ పెట్టిన ముఖ్య మంత్రి కి ధన్య వాదములు తెలిపారు.కొనిజర్ల మండల సమాఖ్య అధ్యక్షురాలు మా తల్లి ది అన్నపురెడ్డి పల్లి అక్కడికి వెళ్ళడానికి ఐదు వందల పైగా చార్జీలు అయ్యేవి ఉచిత బస్సు సౌకర్యం ద్వారా నేను మా తల్లి గారింటికి పంక్షన్ లకు ఇతర కార్యక్రమాలకు వెళ్లి రావడానికి వీలుగా వుంటుంది బందు మిత్రులను కలుసుకొని సంతోషిస్తున్నాము ఇట్టి ఉచిత ప్రయాణ సౌకర్యం మాకు ఎంతో వుపయోగ కరంగా వుంది ప్రభుత్వానికి ధన్య వాదములు తెలుపుతున్నాను. గార్ల మండల సమాఖ్య అధ్యక్షురాలు (మహా సమాఖ్య సభ్యురాలు ఉమ్మడి జిల్లా) పుల్లూరు నుండి ఖమ్మం రావడానికి గతంలో చార్జీలు పెట్టవలసి వచ్చేదని, మహాలక్ష్మి పదకం ద్వారా ఉచిత ప్రయాణం వలన నేను లబ్ది పొందుతున్నాని ఈ పథకం మహిళలకు, పేదలకు చాల ఉపయోగాకంగా వుందని రాష్ట్ర ప్రభుత్వము వారికి ధన్యవాదములు తెలిపారు

## ప్రాజెక్టుల నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ ప్రక్రియ ను త్వరిత గతిన పూర్తి చేయాలి



ఇంకా పూర్తి చేయవలసిన పనులు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ, కెనాల్ పనులు, రైతులకు పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మూడవ రైల్వేల్కెన్ భూసేకరణ, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణంకు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి రేజర్ల, కిష్టారం, ఎర్రగుంట గ్రామాలలో భూసేకరణ పూర్తి చేసి సింగరేణి సంస్థకు అప్పగించాలన్నారు. పెండింగ్ భూసేకరణ నోటిఫికేషన్ అవార్డు, పరిహారం చెల్లింపు ప్రక్రియకు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు జి. గణేష్, యస్. అశోక్ చక్రవర్తి, ఖమ్మం జాతీయ రహదారుల శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి. దుర్గాప్రసాద్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, రైల్వే శాఖ డిప్యూటీ సీ.ఈ. నాయుడు, రహదారులు, భవనాల శాఖ ఇ.ఇ. శ్యాంప్రసాద్, నేషనల్ హైవేస్ ఇ.ఇ. యుగంధర్, సింగరేణి జనరల్ మేనేజర్ సాలెంరాజు, తహశీల్దార్లు, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ బి. రంజిత్ కుమార్, నేషనల్ హైవేస్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్టు

**-15 తులాలు బంగారం**

**– ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం**



భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) – గత నెలరోజుల క్రితం భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామి నిరంజన్ అనే వ్యక్తి కొంత మంది వ్యక్తుల తో కలసి భద్రాచలం లోని గోల్డుస్మిత్ కాలనీ కి చెందిన ఉండు మాధవ రావు అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగులగొట్టి దానిలో ఏమి దొరక లేదని ఇంటి ముందు నిలిపి ఉంచిన హెూండా షైన్ బండిని దొంగిలించారు. ఇంటి యజమాని ఉండు మాధవరావు తమ ఇంట్లో జరిగిన దొంగతనంపై భద్రాచలం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా, నవంబరు నెల 20 తేదీన దొంగతనమునకు పాల్పడిన మైపా నవీన్, పూజారి సూర్య ప్రకాష్ , సాయి తేజ లపై దర్యాప్తు వేగం చేసి పోలీసులు కేసు సేదించారు. వారిని వద్ద నుండి హెూండా షైన్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. ఈ కేసులో మెదటి ముద్దాయి అయిన దురిశెట్టి స్వామి నిరంజన్ మంగళవారం భద్రాచలం బ్రిడ్జి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సారపాక వైపు నుండి భద్రాచలంనకు మోటార్ సైకిల్ పై వస్తుండగా పట్టుకుని విచారించగా, ఆ వ్యక్తి గతంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చి నా తరువాత కూడ దొంగతనాలకు పాల్పడుతున్నాడ ని, మణుగూరు, గోదావరిఖని లో కూడా దొంగతనాలు చేసి ఆ దొంగతనం చేసిన బంగారాన్ని అతని స్నేహితుడు అయినా సాయి తేజకి ఇచ్చి గుర్తుతెలియని వ్యక్తులు అమ్ముకొని రమ్మని చెబుదామని వెళ్తుండగా పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. వేరు వేరు రెండు ప్రాంతాలలో దొంగిలించిన 15 తులాలు బంగారు వస్తువులు, ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని భద్రాచలం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు భద్రాచలం సిఐ వెల్లడించారు.

# ముగిసిన కార్తీక మాసం

## – భక్తులతో కిటకిట లాడిన దేవాలయాలు



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):

మండలంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న కార్తీక మాస పూజలు మంగళవారం ఉదయం తో ముగిశాయి. కార్తీక మాసం గత నెల 14న ప్రారంభమైంది. అప్పటి నుంచి మహిళలు ఎంతో నిష్టతో ఇళ్లలో, దేవాలయాల్లోను పూజలు చేశారు. ఏన్కూర్, టిఎల్ పేట, బిఆర్ పురం, గార్లఓడ్డు, ఇమాంనగర్, జన్నారం గ్రామాల్లోని దేవాల యాలు మంగళవారం తెల్ల వారు జామున భక్తులతో కిటకిట లాడాయి. ఏనుకూరులోని శివాల యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ మెంబర్లు, భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త మేడేపల్లిని సందర్శించిన అదనపు కలెక్టర్



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):

మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ సందర్శించారు. గ్రామం అంతా తిరిగి పరిస రాలను పరిశీలించారు. గ్రామా ల్లో ఉన్న కొంతమందితో మా ట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల రోజున తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోలింగ్ ను బహిష్కరించిన సంగతి తెలిసిందే. వీళ్లంతా ఓటు వేయాలంటే ఏడె నిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడేపల్లి రావాల్సి ఉంటుంది. రోడ్డు, విద్యుత్ సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అక్కడ పాఠశాలను అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు. ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ, ఆర్ ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఘనంగా అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–

ముదిగొండ మండల కేంద్రమైన ముదిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ శ్రీ కొనేదెల రాధాకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. గురు స్వామి వాగదాని కనకయ్య ఆధ్వర్యంలో 16 మంది అయ్యప్ప భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరి వెళ్లారు. అనంతరం ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాగదానికనకయ్య, కమర్తపుఉమన్, మల్లారపు నరేష్, మార్కపుడి శంకర్, ఉపేందర్, నాగేశ్వరరావు, గొట్టముక్కల నాగరాజు, మాలే హరినాథ్ లు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





సూర్య మేజర్ న్యూస్):

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సి.యస్.సి. మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు దీటుగా తమ కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పలు బహుళజాతి కంపెనీలతో యమ్.ఒ.యు. ఒప్పందాలను కుదుచ్చుకొని ఆయా కంపెనీలతో విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు అవసరమైన శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు గత సంవత్సరం ఇటువంటి విదానాల వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్లు సాధించటం గర్వకారణం అన్నారు. తమ కళాశాలలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులను ఏర్పాటు చేసి విద్యాబోధన గావిస్తునట్లు పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. దీనితో పాటు కళాశాలలో మంచి స్నేహితులను ఎంచుకొని వారి సలహాలు, సూచనలతో పాటు సీనియర్ల తో సత్సంబందాలు కలిగి వారి సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. అదే విధంగా కళాశాలకు విదిగా హాజరవుతూ అధ్యాపకులు బోదించే అంశాలను నేర్చుకోవాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. తమ కళాశాలలో నూతన సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణం రూపొం దించామని తెలిపారు. విద్యార్థులు దీనిని సద్వినియో గం చేసుకోవాలని సూచిం చారు. అలాగే తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని పేర్కొన్నారు. విద్యార్థులు జీవి తంలో స్థిరపడేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా వారి పిల్లలను తయారుచేసేందుకు యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా తమ కళాశాలలో బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూ పకాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, గంగాధర్ పాల్గొన్నారు.




# చలిమంట..చితిమంట అయ్యింది..

## – చలిమంట అంటుకొని నిద్రిస్తున్న వృద్ధుడు మృతి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

చలి మంటే చితి మంటై వృద్ధుడి ప్రాణాలను తీసింది. మంచం దగ్గర మంట వేసి వెచ్చగా పడుకుందామను కున్న వృద్ధుడు నిద్రపోవడంతో మంట దుప్పటి అంటుకుని కాలి మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం బ్రహ్మలకుంట గ్రామానికి చెందిన బూస పుల్లయ్య (70) అనే వృద్ధుడు ఆదివారం రాత్రి చలి మంట వేసుకుని వెచ్చగా నిద్ర పోదామనుకుని మంచం పక్కనే చలిమంట వేసుకొని చలికాచుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు. మంట రాజుకుంటూ కప్పుకున్న దుప్పటికి అంటుకొని మంచానికి కూడా అంటుకొని మంచంపై నిద్రిస్తున్న వృద్ధుడుకి మంటల వ్యాపించి పూర్తిగా కాలిపోయాడు. కుటుంబ సభ్యులు ఘటనను చూసి మంటలు ఆర్పి హుటాహుటిన కల్లూరు ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య కోసం ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై జి. సూరజ్ స్వీకరించి దర్యాప్తు చేపట్టారు.

# మంత్రులకు అభినందనలు తెలియజేసిన ముదిగొండ జర్నలిస్టుల సంఘం



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–

ముదిగొండ మండల కేంద్రంలో ముదిగొండ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంత్రులకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన మల్లు భట్టి విక్రమార్కకి, ఖమ్మం జిల్లా నుంచి రెవెన్యూ, సమాచార శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు ఎన్నికైన సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జర్నలిస్టుగా ప్రయాణం చేసి నేడు తెలంగాణ రాష్ట్ర సీఎంగా బాధ్యత నిర్వహిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డిని జర్నలిస్టుల సంఘం సభ్యులందరు అభినందించారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ వీరస్వామి (సాక్షి), యన్.వి. రమణ (V6, వెలుగు), వనం కృష్ణకాంత్ (నమస్తే తెలంగాణ), ఉప్పు కోటేశ్వరరావు (ఆంధ్రప్రభ),అవుల రామారావు (నవ తెలంగాణ), దిగుట్ల లక్ష్మణ్ (ఏబిఎన్), గోగుల వెంకటకృష్ణ (వార్త), గొల్లపల్లి అప్పారావు (జనంసాక్షి), కందుకూరి రాకేష్ (దిశ), కటారి క్రాంతి (సూర్య), గడ్డం వెంకట్ (నిజం), గుంజులూరి నరేష్ (వార్తమిర్రర్)ఉన్నారు.

# ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులకు తగిన న్యాయం చేయాలి

**ఖమ్మం : సూర్య (మేజర్ న్యూస్):**




స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్బాస్ బాయ్ మాట్లాడుతూ ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులకు సీట్లు దక్కలేదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వ్యక్తులకు పార్టీ టికెట్లు కేటాయించారని అన్నారు . పార్టీ కోసమే పనిచేసి ఎన్నో ఎదురు దెబ్బలు తట్టుకుని , కేసులు పాలై , అవమానలు భరించి ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ తరపున ఎంపీ టికెట్ కేటాయించాలని లేదా ఎమ్మెల్సీ అయినా ఇవ్వాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల గెలుపులో కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు . తెలంగాణలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అధిష్టాన మాటలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు . రాబోయే పార్లమెంటు (ఎంపీ) ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వాళ్లకు కాకుండా పాత వాళ్లకు అవకాశాలు కల్పించాలని కోరారు . కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటా బాబా లాంటి వ్యక్తులకు కూడ నామినేటెడ్ పదవులు కేటాయించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.డి మొహమ్మద్ , ఎన్.ఎస్.యు.ఐ టౌన్ ప్రెసిడెంట్ పి యశ్వంత్ వర్ధన్ , మైనార్టీ నగర నాయకులు ఎండి మహబూబ్ , రెండోవ డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్ డి ఫరీద్ లు పాల్గొన్నారు.

# తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## – సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల వచ్చిన మిఛాన్ తుఫాన్ ప్రభావంతో మండలంలో మిర్చి, పత్తి, వరి రైతులు నష్టపోయారని తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పంటల నష్టతీవ్రతను అంచనా వేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు జిల్లా వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతులను సిపిఐ, రైతు సంఘం నాయకులు పరామర్శించి పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కొత్తగా ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తుఫాన్ బాధిత ప్రాంతాలలోని నష్టపోయిన రైతులకు ధైర్యం కల్పించే దిశగా నష్టపరిహార చర్యలు చేపట్టి, రైతులను ఆదుకోవాలని కోరారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని ఇంతవరకు వ్యవసాయ అధికారులు సందర్శించకపోవడం బాధకరమన్నారు. మధిర ఏడి కొంగర వెంకటేశ్వరరావును రైతుల సమక్షంలో చరవాణి ద్వారా మాట్లాడారు. తక్షణమే అధికారులను పంటలను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు, రైతు నాయకులు వూట్ల కొండలరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఏలూరి రమేష్, మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా నరసయ్య, చావా వీరభద్రం, వంగాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ కార్యక్రమం

**సూర్య మేజర్ న్యూస్**

గోసేవను మించిన సేవా లేదని, నడిచే దేవాలయము శ్రీ గోమాతలని, గోవులను పోషించిన రాజ్యం సుభిక్షంగా ఉంటుందని మన పురాణాలూ, వేదాలు తెలియచేశాయని వాటి పోషణ కొరకు చేపట్టిన ఈ శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికీ కార్తీక మాసం బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, తవుడు వర్కింగ్ యూనియన్, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.56,000/-ల విలువగల గో దాణా కు సంభందించిన తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, బెల్లం బాక్సులు, ఆకుకూరలు, కూరగాయలు తదితర వస్తువులను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, చల్లా రమేష్, వంగవీటి శ్రీనివాసరావు, P.ఉమా శంకర్,K.మురళీ, P.రాజేంద్ర ప్రసాద్, పులిపాటి సంపత్, కొత్తా రాజేశ్వరరావు బజ్జూరి రమణారెడ్డి, గజ్జి సూర్యనారాయణ, E. నాగేశ్వర రావు, సిరికొండ వెంకటేశ్వర్లు, సోమారపు సుధీర్, V. V. సుబ్బారావు, లతో పాటు గోశాల భాద్యులు శ్రీ కేసా హనుమంతరావు, ఓం నారాయణ, చైన్సింగ్ రాజపు రోహిత్ గార్లు దాతలందరకు ధన్యవాదములు తెలిపి, గోప్రేమికులకు, దాతలందరకు అన్నప్రసాద వితరణ చేసినారు. శ్రీ స్థంభాద్రి సేవా సమితి, ఖమ్మం.



# కూనంనేనికి కాంగ్రెస్ నేతలు అభినందనలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఎమ్మేల్యే గా ఎన్నికైన తరువాత తొలిసారిగా మంగళవారం జిల్లా కు వచ్చిన సందర్భంగా నేలకొండపల్లి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు,కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, డివిజన్ నాయకులు యడవల్లి నాగరాజు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మల్లేబోయిన ఉపేందర్ తదితరులు అభినందించారు.

# రఘునాధపాలెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**సూర్య (మేజర్ న్యూస్):**



డిసెంబర్ 12 రఘు నాథపాలెం మండలం అధ్య క్షులు వెగ్గళం ఇమ్మాను యేల్ ఆధ్వర్యంలో రఘునా ధపాలెం మండల ఫాస్టర్ ఫెలోషిప్ సెమీ క్రిస్టమస్ సెలబ్రేషన్స్ ఇమ్మానుయేలు ప్రేయర్ టవర్ నందు ఘనముగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాల్మన్ రాజు రాజమండ్రి క్రీస్తు ప్రేమమయుడు ప్రేమను పంచడానికి ఈ లోకానికి వచ్చాడు అని వాక్య పరిచర్య చేశారు ఈ కార్యక్రమంలో దైవజనురాలు దైవజనులు అధిక సంఖ్యలో పాల్గొని దైవజనులు దైవజనురాలను సన్మానించి కమిటీ కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మందా సంజీవరావు, స్పెషల్ ఆఫీసర్ తిమోతి, మాజీ అధ్యక్షులు బోడ దానియేలు, నందిపాటి అభిషేక్, సెక్రటరీ నల్లగట్ల లాజర్, ట్రెజరర్ కూరపాటి శామ్యూల్, లేగల జీవరత్నం, లింగాల జయరాజ్, విజయ్, యోసేపు, త్యాగరాజ్, జోసెఫ్ నాయక్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిచౌంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతుల పంటలను పరిశీలిస్తున్న..

## -మండల వ్యవసాయ అధికారులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణ(కారేపల్లి డిసెంబర్ 12)మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పరిధిలో సాగు చేస్తున్న మిరప పంటలను పరిశీలించడం జరిగినది. తుఫాను ప్రభావం వలన నేలకు ఒరిగిన మొక్కలలో సస్యరక్షణ చేపట్టవలసినదిగా మండల వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వర్ రెడ్డి సూచించడం జరిగింది. దీనిలో భాగంగా కిందపడి పోయిన మొక్కలను నిలబెట్టి ఉతం ఇవ్వాలి. వర్షం వచ్చి పోయినందున ఇప్పుడు పరిస్థితులలో కాయకుల్లుడు కొమ్మకొల్లుడు ఎక్కువగా ఆశించడం జరిగినది దీని నివారణకు అజాక్స్ స్టాబిన్‌ంటెబుకోనజోల్ 250 మీలీ లేదా పీకాక్సి స్టాబిన్ ం ట్రై సైకలాజోల్ 400 ఎమ్మెల్ లేదా అజాక్స్ స్టాబిన్ ం డైఫైన కొనజోల్ 25 మీలీ పైన తెలిపినటువంటి మందులలో ఏదో ఒకదానిని వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కలు బాగా తడిచే విధంగా పిచికారి చేయాలి అదేవిధంగా పై ముడత నల్లతామర పురుగు ఉధృతి గమనించడం కూడా జరిగినది. దీని నివారణకు గాను బ్లూక్సిమేటామైడ్ 160 మీలీ లేదా బ్రో ఫ్లానలైట్ 50 మీలీ లేదా ఫిబ్రోనిల్ 40 గ్రాములు పైన తెలిపినటువంటి మందులను పై ముడత నల్లతామరు పురుగు ఉధృతికి వారంలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి ఏఈఓ ప్రమీల పోలంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మండలంలో ఎంఎల్ఏ జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన







**-వరద ప్రభావిత ప్రాంతాలు పరిశీలన...**

**- రైతులకు భరోసా**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల సంభవించిన మిచౌ గ్ తుఫాను కారణంగా పంట నష్టం జరిగిన వరద ప్రభావిత ప్రాంతాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించారు. తొలుత మండల పరిధిలోని ముద్దుల గూడెం క్రాస్ రోడ్డు వద్ద వేంచేసి ఉన్న ఏ కుల పోతమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అల్లిపల్లి గ్రామంలోని మండల కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఇంటి వద్ద పంట నష్టం జరిగిన రైతుల సమాచారాన్ని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మందలపల్లి గ్రామ శివారులో తుఫాను కారణంగా నేలకొరిగిన వరి పంటను పరిశీలించి పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే గత 30 సంవత్సరాలుగా మండల కేంద్రంలో ఉన్న బస్టాండుకు బస్సులు రాకుండా నిరుపయోగంగా ఉన్న బస్ స్టాండ్ ను పరిశీలించి త్వరలోనే బస్టాండ్ లోకి బస్సులు వచ్చేలా కృషి చేస్తానని ఎంఎల్ఏ తెలిపారు. ఈ దిశలోనే తుఫాన్ కారణంగా నీరు అధిక ప్రవాహంతో కట్ట తెగిన పేరంటాళ్ళ చెరువును పరిశీలించి చెరువు కట్ట పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అంతేకాకుండా నివాసాలలోకి వరద నీరు చేరి ఇబ్బందులను ఎదుర్కొంటున్న నివాసితులను ఆయన పరామర్శించారు. నీరు ఇళ్లల్లోకి చేరకుండా చర్యలు తీసుకుంటామని ఆయన నివాసితులకు హామీ ఇచ్చారు. తుఫాను కారణంగా వరద ప్రవాహంతో నీట మునిగిన నెమలి పేట గ్రామంలో ఉన్న బ్రిడ్జిని పరిశీలించి బ్రిడ్జి వెడల్పు కు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్కారం, లచ్చాపురం, దిబ్బగూడెం,గ్రామాలలో పంట నష్టాన్ని పరిశీలించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్య ప్రసాద్, మం డల కాంగ్రెస్ నాయకులు ఎల్లిన రాఘవరావు, కోటగిరి సత్యంబాబు, ఎర్రా వసంతరావు,చిన్నంశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, చామర్తి గోపాలకృష్ణ శాస్త్రి (గోపిశాస్త్రి ) సాయల నరసింహారావు, ఎర్రా ప్రసాద్, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, శ్రీరాములు ప్రసాద్, ఆళ్ల వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి చిట్టిబాబు , ఎంపీటీసీ శ్రీను, చిన్నంశెట్టి గోపి, జెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**-చంద్రావుకు ఘన నివాళులు అర్పించిన సిపిఎం**

**-ఏపార్టీ అధికారంలో ఉన్న ప్రజల పక్షాన పోరాటం చేయడమే సిపిఎం లక్ష్యం**

**- సిపిఎం జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజల పక్షాన పోరాటాలు చేయడమే సిపిఎం లక్ష్యమని జిల్లా కార్యదర్శి కనకయ్య అన్నారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే బండారు చంద్రావుకు సిపిఎంపార్టీ ఇచ్చే ఘన నివాళులు తెలిపారు. భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు అమరజీవి బండారు చంద్రావు 38వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా బండారు చంద్రావు స్తూపం వద్ద జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు. చందర్‌రావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జీఎస్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ఎస్ నారాయణలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం డివిజన్‌లో ఆదివాసీలు, ఇతర శ్రామిక ప్రజల హక్కుల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ధన్యజీవి బండారు చంద్రావు అని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో 8సార్లు సిపిఎం గెలుపొందిందని సిపిఎం ప్రజాప్రతినిధులు కృషి ఫలితంగానే మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధికి నోచుకున్నాయని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిపిఎం ఓడిన, ఓటింగ్ శాతం తగ్గిన కృంగిపోయేది లేదని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాటం నిర్వహించడం ద్వారానే ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ లు మాట్లాడుతూ అధికారంలో ఎవరు ఉన్న ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా మంత్రులు భద్రాచలం వచ్చిన సందర్భంలో భద్రాచలం ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా మాట్లాడకపోవటం ఇబ్బంది కలిగిందని, అయినా ఎన్నికల సమయంలో వివిధ సభలలో వారు వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని, ప్రధానంగా గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణం రక్షణకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన అన్నారు. రామాలయం అభివృద్ధి భద్రాచలం పట్టణ అభివృద్ధికి నేడు ఎన్నికైన ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో సాగు నీరు త్రాగునీరు సమస్యలు పరిష్కారానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి. వెంకటరెడ్డి బండారు శరత్ బాబు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణ అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములు కండి...!

**మీ అమూల్యమైన సలహాలు ఇవ్వగలరని మనవి**

**మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా**

మధిర :సూర్య (మేజర్ న్యూస్)

మధిర నియోజకవర్గ శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు మధిర పట్టణ అభివృద్ధి, ప్రణాళిక కార్యక్రమానికి మధిర పట్టణ పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, మధిర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు స్థానిక మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో నందు జరిగే సమావేశానికి హాజరై మీ అమూల్యమైన సలహాలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నాము. మీ అమూల్యమైన సలహాలను పరిశీలించ దానికి అనుగుణంగా మధిర పట్టణ అభివృద్ధిలో మధిర మున్సిపాలిటీ ప్రజలు భాగస్వాములు అవుతారని కోరుతున్నాము.



# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం



**– ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో ఆహారం అనే కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ లోని పేషంట్ల సహాయకులకు ఉచిత భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఏరియా హాస్పిటల్ ఆర్ఎమ్ఓ రాజశేఖర్ పాల్గొని వారి చేతుల మీదగా ఫ్రీ ఫుడ్ సాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, ఎమ్మెల్యే మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ వారు ప్రతి నెల ఆహారాన్ని పేషంట్ల సహాయకులకు ఉచితంగా అందించడం మంచి కార్యక్రమమన్నారు. అలాగే ఎంతోమంది పేదలు, వైద్యం కొరకు భద్రాచలానికి నలువైపుల వున్న గ్రామాలనుంచి పేషెంట్లు ఏరియా హాస్పిటల్ కి వస్తూ ఉంటారని, వారికి ప్రతి నెల మంచి భోజనాన్ని అందిస్తున్నటువంటి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అలాగే అవసరం ఉన్న ప్రతి చోట ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. ఆర్ ఎం ఓ రాజశేఖర్ మాట్లాడుతూ, ఫౌండేషన్ సభ్యులు కరోనా నుంచి కూడా వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మస్తాన్ గారు, ఉస్మాన్, ఖలీల్, ఇమామ్,,అమీర్, ,ఖాయం పాష, బాబాజీ, ఇమామ్,సాదిక్ పాషా సుధాకర్, నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా నాగ సీతారాములు ఎన్నిక

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షులుగా మాజీ క్రీడాకారుడు నాగ సీతారాములు ఎన్నికయ్యారు. మంగళవారం కొత్తగూడెంలోని క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి .కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కమిటీ సమావేశంలో సభ్యులంతా నాగ సీతారాములును గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ పదవిలో నాగ సీతారాములు రెండు సంవత్సరాలు కొనసాగుతారు. ఈ సందర్భంగా నాగ సీతారాములు జిల్లాలో రెజ్లింగ్ క్రీడ అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాలు అందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాగ సీతారాములు గౌరవ అధ్యక్షులు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .కాశీ హుస్సేన్, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కె. కృష్ణారావు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి సదానందం, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కార్మికుల సంక్షేమం సింగరేణి రక్షణకు కృషి చేసింది టీబీజీకేఎస్



– టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు.

ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – సింగరేణి రక్షణకు మనుగడకు కార్మికుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేసిన సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక జే కే ఓసిలో ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం రంగనాథ్ అధ్యక్షత వహించిన గేటు మీటింగ్లో ముఖ్య అతిథిగా అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం సింగరేణి నాలుగు బొగ్గు బ్లాక్ లు వేలానికి పెట్టినా ప్రవేట్ వ్యక్తులు రాకుండా అడ్డుకున్నది కెసిఆర్ ప్రభుత్వమేనని తెలిపారు. ఇల్లందు సింగరేణిలో టెండర్ వేసిన వాడు కూడా అడుగు పెట్టకుండా చేసింది కెసిఆర్ ప్రభుత్వమే నని ఎమ్మెల్యే కార్మికుల ధర్నాలు, దీక్షలు, సమ్మె కారణంగా ఈ గడ్డమీద ప్రవేట్ వాడు కాలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. టీబీజీకేఎస్ కృషివల్లనే ఇల్లందు సింగరేణి నిలబడిందని తెలిపారు. 21 ఇంక్లైన్ మూసివేస్తారని అన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశంతో కార్మికులను ట్రాన్స్ఫర్ కాకుండా ప్రొడక్షన్ లేకున్నా కార్మికుల కోసం, ఇల్లందు మనుగడ కోసం ఆ బావి ని నడిపించింది అప్పటి గుర్తి%శీ%పు సంఘం టీబీజీకేఎస్ మాత్రమేనని, జే కే ఓసి నిలబడటానికి, ఇక్కడి కార్మికులను ట్రాన్స్ఫర్ కాకుండా అపించింది కూడా టీబీజీకేఎస్ మాత్రమేనని కార్మికులు గుర్తుంచుకోవాలన్నారు. అవినీతికి తావులేకుండా సేవలు అందించిన సంఘం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మాత్రమే అన్నారు.కార్మికులకు డిఫెండింగ్ ఉద్యోగాలు, 61సం.వయోపరిమితి, ఉచిత ఏసి, ఉచిత కరెంట్, మహిళలకు ఉద్యోగ అవకాశం, లాభాల వాటా 32% ఇప్పించిన సంఘం టీబీజీకేఎస్ అని వెంకటరావు పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు రంగనాథ్ మాట్లాడుతూ

కార్మికుల హక్కులకోసం రాజీలేని పోరాటం మూలంగానే ఇల్లందు ఏరియా కార్మికులకు ప్రొడక్షన్ గిఫ్ట్ అందించామని , సెక్యూరిటీ డిపార్ట్మెంట్ కార్మికులకు ఫర్నీచర్ , మినరల్ వాటర్ ప్లాంట్, ఏరియా వర్క్ షాప్, , సిహెచ్‌పి, కే ఓసి, జెకే ఓసి లలో మినరల్ వాటర్ ప్లాంటులు ఏర్పాటు చేయించామని తెలిపారు. జెకె కార్మిక వాడల్లో నీటి



ఎద్దడిని నివారణకు మిషన్ భగీరథ నీళ్ళు అందించామని, 24, జెకే గ్రౌండ్స్‌లో ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయించామని, సిఈఆర్ క్లబ్‌ను ఆధునీకరించి నామని, మొట్టమొదటిగా ఇల్లందులో కార్మికుల సౌకర్యార్థం ఏసి అంబులెన్సు లు ఏర్పాటు చేయించామని తెలిపారు. కావున ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ సంఘాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కార్మికులు విజ్ఞతతో ఆలోచించి కార్మిక శ్రేయస్సుకోసం పనిచేసిన నాయ కత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ సమావేశంలో పిట్ సెక్రెటరీ కోటయ్య, గౌస్ మియా, బోలెద్దుల ప్రభాకర్, మేకల శంకర్ రావు, రాము, అవుల శ్రీనివాస్ సతీష్, సత్యనారాయణ, అజీజ్, ప్రభాకర్, శేకర్, రామారావు, రాజయ్య, కాంతా రావు, కలువల వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తెల్లం వెంకటరావును సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గొల్ల భూపతిరావు, అధ్యక్షులు జి.భూషణం రావు ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సహకారం తో నేను ఎమ్మెల్యే గా ఎన్నికైనాని, స్వయాన వారి కార్యాలయంకు ఈ నెల 31వ తేదీన వస్తానని మీ అందరితో కొంత సమయం గడుపుతానన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గొల్ల భూపతిరావు, జి భూషణం రావు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం తరపు నుండి ఎమ్మెల్యేకు కృజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోళ్ల భూపతి రావు, అధ్యక్షులు జి, భూషణం రావు కార్యదర్శి వెంకన్న, ఖాదర్, రామచందర్ రావు, శేఖర్, మాణిక్య కుమారి, కన్నయ లాలు, కృష్ణ ,వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిట్ట కొంచెం... కూత ఘనం

**–రాష్ట్ర స్థాయి వాలిబాల్ పోటీలకు అనగా శ్రీ ఎంపిక**





ఆశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన 7వ తరగతి చదువుతున్న, బచ్చలకూరి అనగా శ్రీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైంది. కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో జరిగిన అండర్ -14 జూనియర్ పాఠశాలల స్థాయి వాలీ బాల్ క్రీడా పోటీలో (ఎస్‌జిఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టులో ఆడేందుకు జట్టులో ఎంపికయింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట లో ఈ నెల 13.14.15 తేదీలో జరిగే వాలీ బాల్ పోటీలో ఆమె పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన అనగాశ్రీ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు, గ్రామ ప్రజలు అభినందించారు.

## సి కే నాగార్జున కుమార్తె చిక్కిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కందుకూరి నాగార్జున(సికే ) కుమార్తె వరలక్ష్మిదేవి పుట్టినరోజు సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ నాగార్జున నివాసానికి మంగళవారం విచ్చేసి పుట్టినరోజు జరుపుకుంటున్న వరలక్ష్మీ దేవికి అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా తొలిసారి మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, కోటగిరి సత్యంబాబు, చిన్నంశెట్టి, సాయిల నరసింహారావు, సీనియర్ నాయకులు ఎల్లిన రాఘవరావు, జెట్టి వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసిన సోంపల్లి కాంగ్రెస్ నాయకులు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లును సోంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం మణుగూరులో కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సోంపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పాయం వెంకటేశ్వర్లను గెలిపించేందుకు గ్రామంలో ఎటువంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి మెజార్టీని తీసుకువచ్చేందుకు పని చేశామని తెలిపారు. అంతేకాకుండా గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో సోంపల్లి నుండి మోరంపల్లి బంజర గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం వేయించారని వారు గుర్తు చేశారు. రానున్న రోజులలో సోంపల్లి గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బోరెం సంపత్ కుమార్, పండగ వెంకటేశ్వర్లు( వెంకటి )పొందు సాయిబు, నస్కూరి క్రాంతి కుమార్, పెంకె నాగేంద్రబాబు, బాగి సాయి, నస్కూరి వరుణ్, బోరం ప్రమోద్, బోర శ్రీను ,మున్నేటి సత్యనారాయణ, బింగి ఈశ్వర్ ,నస్కూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల కు పలువురి అభినందనలు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు పట్ల పలువురు డిసిఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ను అభినందించారు. మంగళవారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. పాత పాల్వంచ లోని యువకులు కొత్వాల ను కలిసి గజమాలతో సత్కరించారు. పాల్వంచ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు కొత్వాల ను శాలువా, బొకే లతో సన్మానించారు. పాల్వంచ మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటో యూనియన్ నాయకులు కొత్వాల ను సత్కరించి, వినతులు ఇచ్చారు.

## సిపిఎం గ్రామ శాఖ నాయకుడు గుడివాడ గోపి మృతి

**– నివాళులర్పించిన సిపిఎం నాయకులు**



చర్ల , సూర్య (మేజర్ న్యూస్) –మండలపరిధిలోని సత్యనారాయణపురం సిపిఎం శాఖ నాయకులు గుడివాడ గోపి సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు కారం పుల్లయ్య బ్రహ్మచారి ఆయన భౌతిక కాయంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో తనదైన శైలిలో చురుకైన పాత్ర పోషించేవాడని పోడు భూముల పోరాటంలో , గ్రామ సమస్యల్లో పోరాటం చేసిన వ్యక్తిని అలాంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం పార్టీకి తీరని లోటని గోపి ఆశయ సాధనకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్, మండల నాయకులు మచ్చ రామారావు, తాటి నాగమణి, శ్యామల, వెంకటేశ్వర్లు, పెద్దారపు శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే పాయంని కలిసిన మొండికుంట కాంగ్రెస్ శ్రేణులు

ఆశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మణుగూరులోని వారి నివాసం లో మొండికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకంక్షలు తెలిపారు. అలాగే మొండికుంట ను నూతన మండలం గా చేయాలని కొరుచు మెమొరాండం అందచేయటం జరిగినది.అలాగే మొండికుంట గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.



# కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూ ను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలి




– అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసన...

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ పాల్వంచ పట్టణ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు ధీరజ్ సాహూ ఇంట్లో జరిగిన ఐటి దాడుల్లో రూ 355 కోట్ల పైచిలుకు అక్రమ నగదు పట్టుబడడం పై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం పాల్వంచ పట్టణ కమిటీ అధ్యక్షులు మానుపురి ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధీరజ్ సాహు ను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని, రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని, డిమాండ్ చేస్తూ ప్లే కార్లను ప్రదర్శించారు .అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇంతవరకు జరిగిన ఐటీ దాడుల్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టు పట్టడం ఇదే మొదటిసారి అని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడి సంపాదించిన డబ్బుతో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం, రాహుల్ గాంధీ, నోరు మెదపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతి నిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, బీమాల్ కుమార్ జైన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాస్ రావు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య రవి నాయక్, పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్, గంగపురి దుర్గాప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంధం నాగేంద్ర ప్రసాద్, జిల్లా నాయకులు అలువాల సందీప్,బట్టు శివ, నర్సుదాస్,గోవర్ధన్, కల్లోజి శివ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### -నిమ్మల రాంబాబు







పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పాల్వంచలో సిపిఐ (ఎం-ఎల్) ప్రజాపంథా పార్టీ.అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన, ఏ ఓ.కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏ ఓ.కి డిమాండ్స్ తో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా ప్రజాఫంథా పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే. తగిన చర్యలు చేపట్టాలన్నారు. నష్టపోయిన రైతుల కు ఎకరానికి. వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలకు రూ 40వేలు, పత్తి పంటకు రూ 50 వేలు, మిరప పంటకు రూ 10వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. పంట నష్టపోకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక ధాన్యం నిల్వ గోడౌన్ ఏర్పాటుచేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని. వ్యవసాయానికి అనుసంధానం చేయాలని. వెంటనే రబీ పంట సాగు కోసం. పేద రైతులకు అవసరమ్కెనన్ని విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, బ్యాంకు రుణాలను పూర్తి సబ్సిడీ కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కార్యదర్శి పూనెం రమేశ్, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకుడురాయబారపు వెంకటేశ్వర్లు, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకురాలు వి.పద్మ, నాయకులు రాం శ్రీను, తాటి రమేశ్, యం.సురేష్, అజయ్, మనోజ్, గణేష్, గంగరాజు, రాధ, వెంకటరమణ, మల్లమ్మ, యస్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకోవాలి

### -సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో

### తహశీల్దార్‌కు వినతి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని అన్ని విధాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని వరి, మొక్కజొన్నలకు ఎకరానికి రూ.25 వేలు, పత్తి ఎకరానికి రూ.50వేలు, మిర్చి ఎకరానికి రూ.1లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరిగి రబీ పంటలకు వడ్డీ లేని రుణాలుఇవ్వాలని, అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఉచితంగా ఇవ్వాలని, పశువులు, ఇండ్లు నష్టపడ్డ వారికి పరిహారం ఇవ్వాలని తుఫానుల నుండి పంటల రక్షణ చర్యలు తీసుకోవాలని, తడిసిన పంటలు ఎంఎస్పి ధరలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కనుక తుఫాను బాధిత రైతులను ఆదుకొనుటకు ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి రైతు ఎంత నష్టపడ్డాడో అంచనా వేసి న్యాయమైన పరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, కంగాల భూలక్ష్మి, సర్పంచ్ కంగాల గోవింద్ రావు, మడకం ముత్యాలరావు, మడకం పాపారావు, రామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.



# నందమూరినగర్ దేవాలయంలో కార్తీక అన్నసమారాధన

### -వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని నందమూరినగర్‌లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం కార్తీక అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. పలు రకాల పండ్లతో స్వామివారికి అభిషేకం చేశారు. అదే విధంగా చామంతి పూలతో సహస్రనామార్చనలు జరిపారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులకు కార్తీక అన్న సమారాధన నిర్వహించగా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నిర్వాహకులు భక్తులు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లు చేశారు.

# ప్రైవేటు ప్రజా రవాణా కార్మికులను కాపాడండి

### -కార్మిక జేఏసీ డిమాండ్.

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6గ్యారంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నదని,మహిళకు ఉచిత బస్ పథకం ప్రారంభించడంతో ఆటో, టాటా మ్యాజిక్,జీపు, కారు డ్రైవర్‌ల బ్రతుకులు చిద్రమయ్యాయని సిఐటియు నుండి అబ్దుల్ నబీ ఐఎఫ్టియు నుండి యాకూబ్ షా వలి లు అన్నారు. రోడ్డున పడ్డ మోటారు రంగా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసీల్దార్ రవికుమార్ కు కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మోటారు కార్మిక రంగ నాయకులు మాట్లాడుతూ ఒక్కొక్క ఆటో నుండి టాటా మ్యాజిక్ వరకు ఒక్కక్కరు పదిహేను నుండి ఇరవై వేల రూపాయలు ఈఎంఐలు కట్టాలని, కుటుంబ పోషణ, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ తదితర చెల్లింపులు ప్రతీ నెలా ఉంటాయన్నారు. ఒక్కో డ్రైవర్ డిగ్రీ, పీజీలు చేసి ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పొందుతున్నారని, మహా లక్ష్మీ పథకంతో వీరంతా రోడ్డున పడ్డారని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని డ్రైవర్లకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రత్యామ్నయ దారి చూపాలని వారు ప్రభుత్వాన్నికోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు తాళ్లూరి కృష్ణ, బోయిన శేఖర్, తోట శివ, రాంబాబు, రామకృష్ణ, నరేష్, సుదర్శన్, రాము, సీతారాములు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# కమలేష్ చంద్ర కమిటి సిఫార్సులు అమలు చేయాలి

### -డిమాండ్‌ల సాధనకై తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

అశ్వారావుపేట,సూర్య (మేజర్‌న్యూస్)–కమలేష్ చంద్ర కమిటి సిఫార్సులను అమలు చేసి 8 గంటల పని విధానాన్ని వర్తింప చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు డిమాండ్ చేశారు. సంఘ పిలుపులో భాగంగా ఉద్యోగులకు పెన్షన్ తో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా స్థానిక తపాలా కార్యాలయం వద్ద ఉద్యోగులు మాట్లాడుతూ సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్ ఉన్నవారికి అదనపు ఇంక్రిమెంట్లు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. అర్హత గల వారికి ఉద్యోగన్నతి కల్పించాలని కోరారు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాడ్యుటీ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలన్నారు. పెయిడ్ లీవ్‌లను 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకునే అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘ అధ్యక్షులు దుర్వాసనరావు, కార్యనిర్వాహక సభ్యులు నవీన్, సరియం జ్యోతి, లాల్‌అహ్మద్, ఫైజుద్దీన్, శ్రీకాంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సంఘాలకు కార్మికుల ఓట్లు అడిగే హక్కు లేదు



**– టిబిజికెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి.**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ ఓసిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన మంగళవారం సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిబిజికెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన ఎన్నో హక్కులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సాధించిందని తెలిపారు. ఇందులో ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్, మహిళలకు ఉద్యోగ అవకాశాలు, అంబేద్కర్ జయంతికి వేతనంతో కూడిన సెలవు, సంక్రాంతి రంజాన్ క్రిస్టమస్ లకు వేతనంతో కూడిన సెలవు, రిటైర్మెంట్ వయసు పెంపు, కార్మికుల గృహ సముదాయాలకు ఏసి సౌకర్యం మొదలైన హక్కులు సాధించి పెట్టిందని తెలియజేశారు. కానీ జాతీయ సంఘాలు అని చెప్పుకునే వారు ఇంటి కిరాయి కూడా కరువు బత్యం పెరుగుదలతో సమన్వయం చేసి 8,9,10 శాతంగా నిర్ణయించి కార్మికులకు అన్యాయం చేసారన్నారు. మూడు సంవత్సరములకు ఒకసారి రివ్యూ చేయవలసిన పెన్షన్ స్కీం 20 సంవత్సరాలు అయినా రివ్యూ చేయలేదని, క్యాడర్ స్కీములు, ఎలవెన్స్ ల పై ఎలాంటి చర్చా జరగలేదని విమర్శించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ ప్రస్తుతం జెవిఆర్ ఓసీలో అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సాధించి పెట్టినవేనన్నారు. పీవీ నర్సింహా రావు కాలనీ కి అప్రోచ్ రోడ్డు సాంక్షన్ అయ్యిందని, కొత్తగూడెం నుంచి ట్రాన్స్ఫర్ అయిన ఏ వ్యక్తిని దూర ప్రదేశాలకు వెళ్లకుండా ఆపిన ఘనత తమదేనని తెలిపారు. కాబట్టి రానున్న సింగరేణి ఎన్నికలలో బాణం గుర్తుపై ఓటు వేసి కార్మికులందరూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించవలసిన బాధ్యత ఉన్నదని తెలియజేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సత్తుపల్లి ఇన్చార్జిగా చెన్నకేశవరావు, పిట్ సెక్రటరీగా ఉపేంద్ర చారిని నియమించారు. ఈ కార్యక్రమంలో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ రమేష్ బాబు, బ్రాంచ్ సెక్రటరీ మాధవరెడ్డి, జె విఆర్ఓసి పిట్ సెక్రటరీ ఉపేంద్ర చారి, కిష్టారం ఓ సి ఫిట్ సెక్రటరీ మురళి, రిలే షిఫ్ట్ ఇన్ చార్జీలు క్రాంతి, విజేందర్, ఐవి రెడ్డి, కోన వెంకటేశ్వర్లు,మురళి, కోటి, బారోత్ శ్రీనివాస్, యూసఫ్, అంబ్రోస్, రవిబాబు, లింగమూర్తి, మైన్స్ కమిటీ సభ్యులు సురేష్, సెక్యూరిటీ ఇన్చార్జి విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి లో నేటి నుండి అధ్యయనోత్సవాలు

**-ఈ నెల 22న తేపోత్సవం ...**
**23న ఉత్తర ద్వార దర్శనం.**
**-సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంకఅల...**






భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ గా అని ఏర్పాట్లు చేయాలని అధికారుల ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన నది ఐలాండ్లో బాణాసంచాలు కాల్చుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్ధి కరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్ కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆరహార తనిఖీ అధికారులను ఆదేశించారు. తెప్పలోనికి. అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపివోకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదుపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాదికారికి సూచించారు. దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో. మద్యం అమ్మకాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని, మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని అధికారులను ఆదేశించారు పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్టీవో, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. హోటల్స్ లో తిను బండారాలను తనకి చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## అన్నవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎస్పి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అన్నవితరణ కార్యక్రమాన్ని కొత్తగూడెం డిఎస్పి ఎస్కే అబ్దుల్ రెహమాన్ ప్రారంభించారు. ప్రతి నెల అమావాస్య రోజున అన్నవితరణ కార్యక్రమం చేయాలని సంకల్పంతో మంగళవారం అమావాస్య ని పురస్కరించుకొని కొత్తగూడెం బస్టాండ్ వద్ద అన్నవితరణ కార్యక్రమం చేపట్టినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు తాటిపల్లి శంకర్ బాబు, కంభంపాటి రమేష్, కొదుమూరు శ్రీనివాసరావు, గౌరు వెంకటేశం, ఎం. వెంకటేశ్వరరావు, గుణిపాటి ఆనంద్, భోగ నారాయణ, మిట్టపల్లి పాండయ్య, మరికొంత మంది వ్యాపారాలు పాల్గొన్నారు.

## వనమా రాఘవ బాధితులకు న్యాయం చేయాలి

**- రాఘవ అరాచకాలపై సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తాం**

**- విలేకరుల సమావేశంలో బాధితులు, టిడిపి నాయకులు కనకాల**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణంలో తండ్రి వనమా వెంకటేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆయన కుమారుడు వనమా రాఘవేంద్రరావు 25 సంవత్సరాల పాటు అరాచక పాలనతో ప్రజా సంపదను దోచుకున్నారని, రియల్ ఎస్టేట్ భూ యజమానులు వ్యాపారులందరూ రాఘవ దోపిడీకి గురయ్యారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనకాల అనంత రాములు అన్నారు. మంగళవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మసీదు గుట్ట శిరోమండలం రామకృష్ణ నలుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్య చర్ల చిట్టయ్య హత్య ఇంకా ఇలాంటి ఎన్నో అరాచకాలను సాగించిన వనమా రాఘవేంద్రరావు 2021లో సాల్మన్ పేరేజీకి సంబంధించిన మూడు ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నాడన్నారు. 2021లో ధరణి హోటల్ వచ్చిన తర్వాత రాఘవ కుటుంబం పాల్వంచ పట్టణంలో అనేక బినామీ పేర్లతో అక్రమంగా ఆస్తిని సంపాదించారని తెలిపారు. 810 నంబర్లు బైనంబర్గా సృష్టించి అక్కడ ఉన్న భూమిని ఆక్రమించుకొని వారి నివాసం ఉంటున్న ఇంటిని కూల్చివేశారని తెలిపారు. డీసీఎం రోడ్ లోని అయ్యప్ప గుడి ఎదురుగా 600 గజాల స్థలం రోడ్డుతో సహా ఆక్రమించి అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. నవభారత వద్ద రెండు ఎకరాల భూమి తెలంగాణ నగర్ లో 817 బై నెంబర్తో ఒక ఎకరం ఆక్రమించుకున్నాడని అన్నారు. రానున్న రోజుల్లో రాఘవ అక్రమ సంపదను అరాచకాలను వివరిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జిల్లా మంత్రులను కలిసి వివరిస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో బాధితులు ఫెరా జి.సాల్మన్, శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిని దుర్గారావు, వీరమాచినేని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌ఫేయిర్‌ను విజయవంతం చేయడం

**- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాలల మేళ**
**- వివిధ కమీటీలతో సమీక్షించిన డిఈఓ**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 18 నుండి 21వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆధ్వర్యంలో జరిగే జిల్లా సైన్సుఫెయిర్‌ను విజయవంతం చేయాలని, సైన్సుఫెయిర్ కోసం వివిధ కమిటీలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరచారి కోరారు. మంగళవారం పాల్వంచలోని డిఎవి మోడల్ పాఠశాలలో సైన్సుఫెయిర్ కమిటీల కన్వినర్స్, సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18 నుండి జరిగే సైన్సుఫెయిర్ కోసం 15 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిలో ప్రతి ఒక్కరు తమ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా సైన్సు ఆఫీసర్ ఎస్.చలపతిరాజు సైన్సుఫెయిర్ కమిటీలు వారి విధులు గురించి వివరించారు. ఈ 18వ తేదీన జిల్లా కమిటీల సమావేశం పాల్వంచలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహ కమీషనర్ ఎస్.మాధవరావు, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, వివిధ మండలాలకు చెందిన ఎంఈఓ సత్యనారాయణ, లక్ష్మీ, కెఎస్‌ఎం ప్రిన్సిపాల్ ఎస్.జగన్, ఎ.రామారవు, బి.సంపత్‌కుమార్, పి.సాయికృష్ణ, యు.ఆనందర్‌కుమార్, ప్రకాశ్‌కుమార్, కిరణ్‌కుమార్, సిహెచ్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జయహెూజాతీయ సభకు చలో నెల్లూరు

- వెలిమిశెట్టి వీరన్న.



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - నెల్లూరు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో డిసెంబర్ 19న జరగబోయే జైహెూ 2వ జాతీయ సమ్మేళనంలో15 రాష్ట్రాల నుండి వస్తున్న ప్రతినిధులతో మీరు పాల్గొని జైహెూ సభని విజయవంతం చెయ్యాలని జై భారత్ బీసీ హక్కుల పోరాట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్మిశెట్టి వీరన్న జై భారత్ కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లందు కరెంట్ ఆఫీస్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో జైహెూ రెండవ జాతీయ సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెల్మిశెట్టి వీరన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు పట్టణ సమీపంలో పెన్నా నది తీరంలో డిసెంబర్ 19న పల్లెపాడు గ్రామంలో సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఉదయం 8 గంటలకు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి సమైక్యత ప్రదర్శన ఉంటుందని అనంతరం ఉదయం 10:30 కు పినాకిని గాంధీ ఆశ్రమంలో ప్రతినిధుల సభ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. హిందూ ముస్లిం ఏక్ హెూ సబ్ హిందుస్తానీ ఏ కో అనే నినాదంతో ప్రజల ఐక్యతను చాటి చెప్పాలని ఈ దేశంలో నుండి మతోన్మాదాన్ని తరిమివేయాలని ఇందుకోసం డిసెంబర్ 19న నెల్లూరులో జరగబోయే జయహెూ రెండవ జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక విప్లవరణ భేరి బీసీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడు తొగరు శ్రీనివాస్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్యం సురేంద్రబాబు, ఎస్టీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడు కోరం అశోక్, నాయకులు ఎండి.గౌస్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు మోసపూరిత హామీలు నమ్మవద్దు

**- పిట్ సమావేశంలో ఎఐటియుసి జనరల్ సెక్రటరీ సారయ్య**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 27న సింగరేణిలో జరిగే యూనియన్ ఎన్నికలు తరుణంలో ఎన్నడూ రాణి సంఘాలు కార్మికుల ముందుకు వచ్చి చాలా హామీలు ఇచ్చి అన్ని తామే చేసినట్టు ప్రచారం చేస్తున్నాయని అవి నమ్మి కార్మికులు మోసపోవద్దని జుపిటి జనరల్ సెక్రెటరీ సారయ్య పేర్కొన్నారు. మంగళవారం సెంట్రల్ షాప్‌లో జరిగిన ఫిట్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా హాజరైన జుపిటి జనరల్ సెక్రెటరీ సారయ్య మాట్లాడారు. గత ఐదేళ్లుగా సంస్థలో జరిగిన కష్టనష్టాలు గుర్తుంచుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడిన ఏఐటియుసిని ఆదరించాలని కోరారు. సర్కార్ సంఘాలను నమ్మి మోసపోవద్దని పది సంవత్సరముల అధికారంలో ప్రభుత్వం ఉన్న ఏమీ చేయలేని టీబీజీకేఎస్ గతంలో ఐఎన్టీయూసీలు కార్మికులను ఎలా వేధించాయో గుర్తుంచుకోవాలని, రానున్న రోజులలో ప్రస్తుతం మనం గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సాధించుకోవాలన్నారు. సింగరేణి కార్మికులకు ఇప్పటివరకు ఏఐటీయూసీ సాధించిన లాభాల బోనస్సు లాభాల వాటా వేచిగూడ హక్కులు ఏరియర్స్ రఘునాథరెడ్డి అవార్డు వారసత్వ ఉద్యోగాలు ఇకముందు సాధించుకోవాల్సిన సొంత ఇంటి పథకం, పెక్స్ పై, ఇన్కమ్ టాక్స్, కొత్తగనులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు విద్యా వైద్యము సంబంధించిన హక్కులు కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు ఉన్నాయని వీటన్నిటిని సాధించుకోవాలంటే చరిత్ర అనుభవం కలిగిన ఏఐటీయూసీతోనే సాధ్యమన్నారు. ఈ నెల 27 జరిగే ఎన్నికల్లో కార్మికులందరూ మంచి నిర్ణయం తీసుకొని ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్. బ్రాంచి కార్యదర్శి ఎస్.వి.రమణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఫర్, ఫిట్ సెక్రెటరీ రామ్ శంకర్, నరసయ్య, నాగయ్య, రవీందర్, నితిన్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కూనంనేనిని మర్యాదపూర్వకంగా కలిసిన చీఫ్ ఇంజనీర్స్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును కెటిపిఎస్ -7వ దశ సీఈ పి.వెంకటేశ్వరరావు, కెటిపిఎస్-5, 6 దశల సిఈ ఎం.ప్రభాకర్‌రావు, ట్రైనింగ్ ఇన్సిట్యూట్ సిఈ కె.శ్రీనివాసబాబు, డిఈలు ఎస్ఎన్ఎస్.శేఖర్, జె.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వర్లులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేనిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కెటిపిఎస్-5, 6, 7 దశలు, ట్రైనింగ్ ఇన్సిట్యూట్‌కు కావలసిన సహాయ సహకారములను తన వంతుగా అందచేసేందుకు సహకరిస్తానని తెలిపారు.

### కొత్తగూడెం అభివృద్ధికి, దివ్యాంగుల అభ్యున్నతికి సహకరించాలి

**- ఎమ్మెల్యే కూనంనేనికి శుభాకాంక్షలు తెలిపిన సతీష్ గుండపునేని**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనమనేని సాంబశివరావుని మంగళవారం ఆయన స్వగృహంలో కలిసిన తెలంగాణ విభిన్న ప్రతిభవంతుల సంఘం (టివిపిఎస్) సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, విజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజవర్గ శాసనసభ్యులుగా నియోజకవర్గ అభివృద్ధికి అదేవిధంగా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయనను అభ్యర్థించారు. నియోజకవర్గంలో సుమారు 5 వేల మంది దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలని వారికి అన్ని సంక్షేమ పథకాలలో 5 శాతం వాటా కచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని, మున్సిపల్, జెడ్పినిధుల్లో 5 శాతం నిధులను వారి అభ్యున్నతికే ఖర్చు చేయాలని తద్వారా వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. అదేవిధంగా నియోజవర్గ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా బైపాస్ రోడ్డు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు మాలోతు జగ్గు దాస్, విజేఏసీ జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్, గట్ల రమేష్, కళా బాబురెడ్డి, చాంద్‌పాషా, సాయిబాబా, రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎండి ఇబ్రహీం కు కాంగ్రెస్ లో సముచిత స్ధానాన్ని కల్పించాలి

**- పార్టీ కష్ట కాలంలో వెన్నంటి ఉన్న నాయకుడు**
**- హాత్ సే హాత్ జోడో లో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తో కలిసి పాదయాత్ర**
**- ఖర్చుకు వెనకాడకుండా పార్టీ కార్యక్రమాలకు హాజరు**



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - కాంగ్రెస్ పార్టీ అంటే ఆయనకు అమితమైన ప్రేమ, రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలు ఎక్కడ ఉన్నప్పటికీ తన అనుచర వర్గంతో హాజరు కావడం, అధిష్టాన వర్గ నాయకులను కలిసి ఇల్లందు లో పార్టీ అభివృద్ధి ని గురించి చర్చించడం ఎన్నికల ముందు వరకు ఎండి ఇబ్రహీం చేసిన పనిది. అయితే ప్రస్తుతం ఇబ్రహీం అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్గా కొనసాగుతున్నారు. పార్టీలోని వర్గాలకు అతీతంగా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసి నలుగురిచే శభాష్ అనిపించుకున్నాడు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం ప్రయత్నించిన ఆశావాహుల అందరితో కలిసి ఎవరికి టికెట్ వచ్చిన అందరం కలిసి పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇల్లందుకు వచ్చినప్పుడు ఆయనతోపాటు హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అదేవిధంగా అదిలాబాద్ జిల్లా బోద్ నియోజకవర్గంలోనీ ఇచ్చోడ గ్రామంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. కాబట్టి ఇబ్రహీం సేవలను గుర్తించి తక్షణమే నియోజకవర్గంలో ఆయనకు సముచిత స్థానాన్ని కల్పించాలని పలువురు కోరుతున్నారు. కాంగ్రెస్,ఐఎన్టీయూసీ, యువజన కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులు కూడా తనకు సహకరించాలని ఇబ్రహీం విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాగడ గుర్తుపై ఓటు వేసి బిఎంఎస్ ని గెలిపించండి





**– కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేపిస్తాం**
**– సిఇఆర్ క్లబ్ ను ఆధునికరిస్తాం**
**– ఎబికెఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 27న సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడ గుర్తుపై ఓటు వేసి బిఎంఎస్‌ని గెలిపించాలని సింగరేణి కోల్ మెన్ కార్మిక సంఘ్ –బిఎంఎస్ ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి కోరారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌సిహెచ్‌పిలో మొగిలిపాక రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ఎబికెఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్‌ఎంఎస్–ఎన్‌ఈ సభ్యులు పి.మాధవనాయక్ పాల్గొని మాట్లాడారు. సింగరేణిలోనీ స్కూల్స్‌లో నాణ్యమైన విద్య అందించడంలో యాజమాన్యము పూర్తిగా విఫలమైందన్నారు. కాలానుగుణంగా స్కూలను ఆధునీకరణ జరగలేదని, దాని మూలాన కార్మికుల పిల్లలు లక్షల రూపాయలు డొనేషన్లు కట్టి ప్రైవేటు స్కూళ్లలో చదువుకుంటున్నారు. మన పక్కనే ఉన్న నవభారత్ ప్రైవేట్ సంస్థ ఒక కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందించగలిగినప్పుడు ఇంత పెద్ద సంస్థ లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. గత కొంతకాలంగా బిఎంఎస్ పోరాటం యొక్క పోరాటాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వము కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు సంబంధించిన వ్యవస్థలపై తెలియజేయాల్సిందిగా కోరారు. అయిన యాజమాన్యం తడచెవిన పెట్టింది. బిఎంఎస్ గెలిచిన వెంటనే సింగరేణిలో ఉన్న స్కూల్స్ అన్నింటిని ఆరు నెలల్లో ఆధునికరించి కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించుటకై కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణిలో సి.ఈ. ఆర్. క్లబ్ ను కార్మికులకు అందుబాటులో లేకుండా పడవు పడేశారు. కావున తగిన విధంగా సి.ఈ. ఆర్. క్లబ్బును బిఎంఎస్ కార్మిక గుర్తింపు సంఘంగా గెలిచిన వెంటనే ఆధునికరించి అధికారుల క్లబ్‌ల మాదిరిగా ఫ్యామిలీ డే ను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కార్మికులు పదవి విరమణ అనంతరము ఘనంగా సివిఆర్ క్లబ్లో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి సన్మానం చేసుకుందామని హామీ ఇచ్చారు. కార్మికులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. అధికారం కూలిపోయిన కార్మిక సంఘం నాయకులు మళ్లీ కొత్తగా అధికారం పొందిన పార్టీల కండువాలు జెండాలు మార్చుకొని మీ ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఎవరైతే సింగరేణిని భ్రష్టు పట్టించారో, సింగరేణి సంస్థను అప్పుల ఊబిలో నెట్టడానికి కారకులయ్యారో,కార్మిక సంఘాలను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారో, వాళ్లే జండాలు మార్చుకొని మీ ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీళ్ళతో తస్మాత్ జాగ్రత్త ఉండాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. స్వార్థం కోసం స్వలాభం అవినీతిమయంగా సంస్థను మార్చిన నాయకులు రంగులు మార్చుకొని కార్మికులను సంస్థను దోపిడి చేస్తారని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో అనేక అవినీతిలో జరుగుతున్న ప్రశ్నించకుండా, అంతర్గత ప్రైవేటీకరణ జరుగుతుంటే నోరు మెదుపని వాళ్ళు ఇప్పుడు మళ్లీ వాళ్ల కార్మికులను మోసం చేయటానికి వస్తున్నారని తెలిపారు. కార్మికులు జాగ్రత్తగా ఉండి వాళ్లను తరిమికొట్టాల్సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అధికారం ఉన్నా లేకపోయినా కార్మికుల కోసం సంస్థ కోసం నిరంతరం పరితపించే బిఎంఎస్‌ను ఆదరించి కాగడ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ పవన్‌కుమార్ ప్రధాన కార్యదర్శి, సంగం చందర్ యూనియన్ కార్యవర్గ సభ్యులు, యూనియన్ నాయకులు సుందర్, ఉదయ్ కుమార్, భీమా, అల్లి ప్రకాష్, సిలుగోరి శీను, మొగిలి పాక నరసింహారావు, అభిద్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 జరిగే సింగరేణి ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటెయ్యండి



**– ఐఎన్‌టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీలు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఆగమవుతున్నటువంటి సింగరేణినీ రక్షించడం కోసం, అణిచి వేయబడుతున్నటువంటి కార్మికుల హక్కుల కోసం, కార్మికుల బంగారు భవిష్యత్తు కోసం ఐఎన్‌టియుసి గడియారం గుర్తుకి ఓటు వేయగలరని ఐఎన్‌టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ నాయక్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్‌లు కోరారు మంగళవారం కొత్తగూడెం ఏరియాలోని పివికె–5 గనిలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ అధ్యక్షతన జరిగిన మీటింగ్‌లో వారు మాట్లాడుతూ ఐఎన్‌టియుసి విధివిధానాలకు ఆకర్షితులై అధిక సంఖ్యలో కార్మికులు యూనియన్ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ అనేది తెలంగాణకు ఒక గుండెకాయ లాంటిదని అటువంటి సింగరేణి సంస్థను ఎంతో అభివృద్ధి చేసి ముందుకు తీసుకుపోవాల్సినటువంటి గత రాష్ట్ర ప్రభుత్వ, పాలకులు సింగరేణి నిర్వీర్యం చేసే అనేక కుట్రలు చేశారని దానివలన ఈ ప్రాంతం, కార్మికులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ, కార్మికుల శ్రమ ద్వారా కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని, కార్మికులకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని సింగరేణి కేవలం వారి ఏటీఎంగా మార్చుకోవడం జరిగిందని ఆరోపించారు. సింగరేణి చరిత్రలో కార్మికుల మీద ఎన్నడూ లేనటువంటి రాజకీయ నిర్బంధ పరిస్థితులు ఇప్పటివరకు కొనసాగాయని వాటిని బద్దలు కొట్టాల్సినటువంటి అవసరం ఉందని వారు మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే అండర్ గ్రౌండ్ మైన్‌లు ఓపెన్ చేస్తామని ఇప్పటివరకు ఒక్కటంటే ఒకటి ఓపెన్ చేసిన పాపాన పోలేదని అంతేకాక సింగరేణి పూర్తిస్థాయి ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఐఎన్‌టియుసికి అవకాశం ఇవ్వాలని, కార్మికుల భవిష్యత్ కోసం సింగరేణి ప్రాంత అభివృద్ధి కోసం సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణ అడ్డుకుంటామని తెలిపారు. సింగరేణి కార్మికులందరికి సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం 20 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని, పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ యాజమాన్యంచే కట్టిస్తామని, కారుణ్య నియామకాలను సులభతరం చేస్తామని, సింగరేణి ప్రతి ఏరియాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్మికులందరూ సింగరేణి యొక్క రక్షణ, భవిష్యత్తు కోసం ఐఎన్‌టియుసి గడియారం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీకే ఓ సి బ్రాంచ్ సెక్రటరీ రాజేశ్వరరావు, యూనియన్ సోషల్ మీడియా నాయకులు మంతెన బాలకృష్ణ, బ్రాంచ్ సెక్రటరీ అశోక్, పివికె ఫిట్ సెక్రటరీ ఋశ్వేశ్వరరావు , పివికె నాయకులు శంకర్, ఆర్‌సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ బిక్షపతి, జికెఓసి ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్, పివికె బ్రాంచ్ సెక్రటరీ సైమన్, పివికె ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణారెడ్డి, కార్పొరేట్ ఆర్గనైజర్ సుబ్రహ్మణ్యం, జికెఓసి సెక్రటరీ గోవర్ధన్, వికె వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ ఐమాన్స్, తదితరులు పాల్గొన్నారు.

# కోరంను సన్మానించిన టెన్త్ బ్యాచ్ క్లాస్ మెట్ లు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను ఆయన తోపాటు ఇల్లందులో చదువుకున్న (1975–76 బ్యాచ్ ) పదో తరగతి క్లాస్మేట్లు ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలదండలతో కనకయ్యను ముంచెత్తారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కనకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు 10వ తరగతి చదువుతున్న రోజుల్లోనీ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ కాసేపు కనకయ్యతో కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల రఘుబాబు, శేఖర్ రాజ్, అయిత విశ్వేశ్వరరావు,మొలుమూరి లక్ష్మణ్, భూపెల్లి మోహన్ రావు, బిందాలాల్ తదితరులు ఉన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్న పాయం

**– ఘన స్వాగతం పలికిన గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయాన్ని మంగళవారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. అయినను గ్రామ ప్రధాన కూడలిలో పూలతో ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం కాలినడకన స్వామివారి ఆలయానికి చేరుకున్నారు స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## కన్నుల పండుగలా హజ్రత్ నాగుల్ మీరా మౌలా చాంద్

## 21 వ దర్గా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు

**– పట్టణ పురవీధుల్లో ఒంటెల, గుర్రాల విన్యాసాలు**
**– చూపరులకు కనువిందు**
**– భక్తి చింతన కల్పించిన వివిధ రకాల బగ్గీలు**







ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రతి ఏటా ఇల్లందులో జరుగుతున్న హాజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ ఉత్సవాలు ఈ ఏడు కూడా ఘనంగా నిర్వహించారు. ఇల్లెందు పట్టణ సమీపంలోని సత్యనారాయణపురం గ్రామ అడవుల్లో కొలువై ఉన్న హాజరత్ నాగుల్ మీరా ఉర్సే షరీఫ్ 21వ ఉత్సవాలను మంగళవారం ఉదయం 8 గంటలకు రెండో నెంబర్ బస్తీలోని దర్గా వద్ద నుండి ప్రారంభించారు. ఈ ఉర్సు లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు తమ విన్యాసాలను ప్రదర్శిస్తుండగా వేలాది సంఖ్యలో ప్రజలు హాజరై తిలకించారు. పాత బస్టాండ్ ,జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, బుగ్గ వారు సెంటర్‌లలో మేళ తాళాల మధ్య గుర్రపు బగ్గీలలో నెలకొనీ ఉన్న హాజరత్ నాగుల్‌మీరా దేవతమూర్తులను ప్రజలు మనసారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దారి పొడవునా భక్తులు తమ ఇష్ట దైవానికి కానుకలు సమర్పిస్తూ భక్తి పారవశ్యులైపోయారు. దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ప్రదర్శనలో పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ఒంటెలు, గుర్రాలు చేసిన విన్యాసాలు పలువుని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా జులీస్ లో పాల్గొన్న అయ్యప్ప భక్తుల భక్తి గీతాలు, ముస్లిం మతస్తుల కవాలి, కోలాట దళం ఆటపాటలు భక్తులకు కనుల విందుతోపాటు దైవం యెడ భక్తి చింతన కల్పించాయి.

# శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయ శివాలయంలో రుద్రాభిషేకములు



## -లక్ష బిల్వార్చన 360 శివలింగాలకు 11 సార్లు రుద్రాభిషేకం , -శివుడికి అన్నపూజ

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా మండల కేంద్రంలోని శృంగేరి జగద్గురు మహాసంస్థానం శ్రీ జ్ఞానానందనాథ ఆశ్రమం రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయం పాత శివాలయంలో ఉదయం 5 గంటల నుండి మహాన్యాస రుద్రాభిషేకములు నిర్వహించారు భక్తులు భక్తిశ్రద్ధలతో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు కార్తీక మాసోత్సవంలో చివరి రోజు సోమ వారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి భక్తులు తెల్లవారుజామునే తలంటు స్థానాలు ఆచరించి శివుడిని దర్శించుకుని పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. అర్చకులు కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి వేదమంత్రాలు వల్లిస్తూ శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.శివుడికి ఇష్టమైన రోజు సోమవారం మాస శివరాత్రి సందర్భంగా వైరా సాయిబాబా మందిరంలో ఉదయం అర్చకులు ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో మాదినేని దుర్గా ప్రసాద్ సునీత దంపతులు అభిషేకాలు నిర్వహించి స్వామివారికి పసుపు కుంకుమ గంధం పూలు పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు తలంటు స్థానం ఆచరించి మడికట్టుకొని శుభ్రతతో వండిన అన్నంను భక్తులతో కలిసి వేదమంత్రోత్సరణాల ఉచ్చరిస్తూ శివలింగానికి అది విగ్నేశ్వరుడికి రూపంగా తయారు చేశారు. స్వామి వారికి అమ్మవారు లకు నంది వాహనానికి కన్నుల పండుగగా అన్నాభిషేకం (అన్న పూజ) నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు ఇంగువ ఉమా శంకర్ శాస్త్రి కేతముక్కల అనిరుద్ శర్మ మాట్లాడుతూ చతుర్ధి సోమవారం మాస శివరాత్రి ఉదయం 9 గంటల నుండి మహా లింగార్చన 360 శివలింగములకు 11సార్లు రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు సాయంత్రం 6 గంటలకు లక్ష బిల్వార్చన మహా శివ పడిపూజ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రీతిగా 2000 మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించామని నీరాజన మంత్రపుష్పం కూష్మాండ గుమ్మడికాయ పూజ ఆదిత్యాది నవగ్రహ సమేత శ్రీ మహా మృత్యుంజయ హెూమం జరిపామని తెలిపారు. కార్తీక మాసంలో శివ పూజలో అన్న లింగార్చనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు ఆవు పాలు పెరుగుతూ కలిపిన అన్నమును శివలింగానికి అద్ది శివుడి ఆకారం ఆకృతులను తయారు చేసి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందన్నారు అన్నంతో అభిషేకించినా అధికార ప్రాప్తి మోక్షము దీర్ఘాయువు కలుగునని భక్తులకు వివరించారు అర్చన అనంతరం ప్రసాదంగా భక్తులు స్వీకరించి శివుడి కృపకు ప్రాప్తులైనారని తెలిపారు మండలంలోని శివాలయాల్లో షిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుండే పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. పూజా కార్యక్రమం లో భక్తులు కేతముక్కల హైమావతి ఇంగువ సాయి లలిత సాదినేని వెంకటేశ్వరరావు వెంకట కృష్ణారావు వ్యాస్ సుధాకర్ ఇందిర నిఖిల్ అవినాష్ మల్లికార్జున్ చిట్యాల పుల్లయ్య పొడపాటి నాగేశ్వరరావు మిద్దె సుబ్బారావు తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి శ్రీనివాస్ మూర్తి 20 మంది వేద పాఠశాల విద్యార్థులు అవధానులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరిది

## - డాక్టర్ కాపామురళీకృష్ణ

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరిది అని లయన్స్ క్లబ్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపామురళీకృష్ణ అన్నారు .స్థానిక ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మన్సూర్ అధ్యక్షతన క్లబ్బు సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ శివ నాగభూషణం గార్ల దాతృత్వంతో పాఠశాలలో వివిధ సామాగ్రి భద్రపరచడం కోసం వారికి కావలసిన విధంగా ఇనుప బీరువాను తయారు చేయించి పాఠశాలకు అందించే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్ని చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉన్నారని వారి ద్వారా విద్యార్థులు మరింత చురుకుగా తయారవుతారని ఆయన అన్నారు ఈ పాఠశాల చాలా కొత్తగా నిర్మించింది కావడంతో గతంలో కూడా ఈ పాఠశాలకు బ్యాగ్స్, పుస్తకాలు,డ్రెస్సులు,డిజిటల్ టీవీ ను,




చైర్స్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి వెంకటరమణ, శివ నాగభూషణం, వై బుచ్చి రామారావు కట్ల సురేష్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మన్సూర్ ఉపాధ్యాయులు దయాకర్ ఎస్ఎంసి చైర్మన్ తల్లితండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు.

# కనుల పండుగగా మహానగర సంకీర్తన

## - భారీగా హాజరైన మహిళలు





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వేంకటా చలపతి దేవస్థానం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా మహానగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. వివరాల్లోకెళ్తే కార్తిక మాసంలోని చివరి సోమవారం కావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహానగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. సన్నాయి మేళాలతో,భజన, కోలాట బృందాలతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా 300 మంది మహిళలు దీపాలను వెలిగించుకొని స్వామివారి నామస్మరణతో గ్రామంలోని పురవీధుల్లో పర్యటించారు.

# "నారాయణ ఇ టెక్నో పాఠశాల విద్యార్థుల వితరణ"



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

మ్మంనగరంలోని జమ్మిబండలో గల నారాయణ ఇ- టెక్నో పాఠశాలలోని విద్యార్థులకు సేవా దృక్పథం అలవాటు చేసే"థాంక్స్ గివింగ్ డే"యాక్టివిటీలో భాగంగా మంగళవారం నాడు ప్రీ ప్రైమరీ విద్యార్థులు'సంకల్ప సేవా సమితి'ఆధ్వర్యంలో వైరా రోడ్డులో గల"రితన్య" హాస్పిటల్ లో"తల సేమియా "వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు పండ్లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం నారాయణ పాఠశాలల ఏజీఎం ఎస్. వేణుగోపాల్, పాఠశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్ సాహెూ, కోఆర్డినేటెడ్ నీలిమ, సంకల్ప సేవా సమితి ఫౌండర్ రవి , రితన్య హాస్పిటల్ డాక్టర్ నారాయణ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ శిరీష, ఏ.వో జయచంద్ర, రాజ్యలక్ష్మి, సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నారాయణ సంస్థ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో చోరీ

## -ఆరెగూడెం- ఆచార్లగూడెం గ్రామాల మధ్య వదిలేసిన హుండీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ఓ దేవాలయం లో గుర్తు తెలియని దుండగులుహుండీని చోరీ చేశారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో కట్టలమ్మ చెరువు వద్ద సెప్టెంబర్ 2 న పెద్దమ్మ తల్లి దేవాలయం ను ప్రారంభించారు. దేవాలయం ఆరంభం సందర్భంగా భారీ ఎత్తున జాతర ను నిర్వహించారు. ఆ సమయంలో భక్తులు హుండీలో పెద్ద ఎత్తున నగదు వేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దేవాలయం నిర్వహకులు హుండీ ని తీయలేదు. కాగా గుర్తు తెలియని దుండగులు దేవాలయం తాళాలు పగలగొట్టి గర్భగుడిలో ఉన్న హుండీ ని ఎత్తుకెళ్లారు. ఆ



హుండీ ని ఆరెగూడెం-ఆచార్లగూడెం గ్రామాల మధ్య హుండీ ని ఓపెన్ చేసి అందులో ఉన్న నగదు ను తీసుకుని హుండీ ని వదిలేసి పారిపోయారు. స్థానికులు గమనించి పోలీసులకు సమచారం అందించారు.ఈ మేరకు ఉండిని దేవాలయం కమిటీ నిర్వాహకులకు అప్పగించారు.సూరి విషయమును స్థానిక ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి స్థానిక పోలీసులకు తెలియజేశారు.ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని విచారణ ప్రారంభించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి సతీష్ తెలిపారు.

